

# తుదినిర్ణయం

మూలం-త్రివేణి
-అనువాదం-శర్వాణి

తెల్లటి గుడ్డమీద రంగుదారంతో పూలుకుట్టడం అయిపోయింది. ఆకుపచ్చదారంతో కొన్ని ఆకులు నింపాను. కుట్టుపని చాలా నెమ్మదిగా సాగుతోంది. ఇంకా కుట్టని ఆకులు రంగు పూసుకోని పటునిలా ఆకారమాత్రంగా గుడ్డమీద కనిపిస్తున్నాయి.

సంధ్య మసక వెలుతురులో గదిలోని వస్తువులు అస్పష్టంగా కనిపిస్తున్నాయి. కుట్టుమీదే దృష్టి నిలపటంవల్ల కళ్ళల్లో నీరు వచ్చింది.

చకచకా కుట్టగలిగే నా చేతివ్రేళ్ళు వయస్సుతో పాటు తమ చలాకీతనాన్ని పోగొట్టుకొన్నాయి.

“రేపు చూద్దాం” అనుకుంటూ కుట్టుగుడ్డ పక్కకు పెట్టి లేచి లైటు వేశాను.

వండుకోవలసిన పనేమీ లేదు. నా ఒక్కదాని కోసం నేనెప్పుడూ రెండు పూటలు వండేదాన్ని కాదు. ఒకేసారి వండి పడేసేదాన్ని.

మరునాడు పిల్లలకు చెప్పవలసిన పాఠం చేతికి తీసుకున్నా.

సరిగ్గా అప్పుడే ఎవరో మృదువుగా తలుపుకొట్టిన చప్పుడయింది.

ఈ సమయంలో వచ్చేవాళ్ళెవరా? అని గడియారం వేపు చూశాను. అప్పుడే ఏడున్నర అయింది.

మళ్ళీ తలుపు చప్పుడయింది.

కొంచం చికాగ్గానే ‘ఎవరది’ అన్నాను.

“నేను” అతి వినయంగా జవాబు వచ్చింది.

ఎవరో నా విద్యార్థుల తల్లిదండ్రులై ఉండవచ్చు. తమ పిల్లల చదువుగురించి అడగడానికి వచ్చిఉంటారు అనుకుంటూ లేచి తలుపు తెరిచాను.

బయట నుంచున్నతనికి సుమారు ఏభై ఏళ్ళుండవచ్చు. చీకటిలో నుంచోవటంవల్ల అతని మొహం కనిపించటంలేదు.

తలుపు బార్లా తెరచి “రండి” అన్నాను.

—40 వ పేజీ చూడండి




## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదియు, మీ సరియైన చర్యను గురించియు మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మిక ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు. చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (W. P.) JULLUNDUR CITY**






మీరు కొను ప్రతి ఓకే తయారీ వస్తువుతోగల బహుమాన కూపనులను చేర్చిపెట్ట ప్రారంభించి, వానికి మారుగా ఇవ్వబడు అత్యాకర్షకమైన స్టెయిన్‌లెస్‌స్టీల్ పాత్రలను — మీకు ఇష్టమైన పరిమాణ ప్రమాణాలలో — మీకు అతి సమీపమునగల ఓకే వ్యాపారి వద్దనుండి పొందండి




OK

తయారుచేసినవారు: ది ఈస్ట్ ఏషియాటిక్ కం. (ఇండియా) ప్రైవేట్ లిమి., మదరాసు.)

EP/EAC-2 TELU

ఈ బహుమతి పథకం మద్రాసు, మైసూరు, కేరళ మరియు ఆంధ్ర రాష్ట్రములకూ మాత్రమే వర్తించును.


# తుది నిర్ణయం

20-వ పేజీ తరువాయి

లోపలికి వచ్చిన అతని నడక నా మనసులో మానిన గాయాన్ని రేపింది.

అది నాకు బాగా పరిచయమైన నడకలా ఉంది. ఎక్కడో, ఎవరో ఇలాగే నడుస్తూండటం చూచి నట్టు గుర్తు. 'ఎవరయి ఉంటారు?'

ఆయన బల్లకు ఎదురుగా కుర్చీమీద కూర్చుని నావేపు చూశారు.

ఒక్కక్షణం కొట్టుకూంటూన్న గుండె ఆగిపోయి నట్లయింది. నరాల్లో ప్రవహిస్తున్న రక్తం గడ్డ కట్టింది. కళ్ళు చీకట్లుక్రమ్మి పడిపోతానేమో అనిపించింది. మెల్లిగా కుర్చీమీద కూర్చొని, ఎండిన పెదవులను నాలుకతో తడుపుకొన్నాను.

గోడమీదున్న పటాలు, గదిలోని కుర్చీ, బల్ల అన్నీ గిర్రున తిరిగి చటుక్కున ఆగిపోయాయి.

అరక్షణం చీకట్లో పామునడగ తొక్కి బెదరి పోయినట్లనిపించినా, మరుక్షణమే పామును చేతిలో పట్టుకుని, ఆడించే పాములవాడి ధీమా వచ్చింది నాకు.

"నమస్తే" అన్నాను చేతులు జోడించి.

"నమస్తే" అన్నారాయన, నిర్ఘాంతపోతూ.

"ఆఁ...మీరెవరో తెలియాలేదే......"

తలవంచుకొని కూర్చున్నఆయన ఆశ్చర్యంతో తలెత్తి చూసి, "నన్ను గుర్తు పట్టలేదా? లలితా" అన్నారు.

"క్షమించండి. నా పేరు లలితకాదు. లలితా దేవి."

అపరిచితులనుండి ఇటువంటి సంబోధన నాకు నచ్చదని సూచిస్తూ అన్నాను.

ఆయన ఇంకా ఆశ్చర్యపోతూ, "నేను—నేను— లలితా......వెంకటేశమూర్తి" అన్నారు తడబడుతూ.

"అలాగా? మీ పేరు తెలిసింది. సరే, మీ అమ్మాయి మా బడిలో చదువుతూందా? ఏ క్లాసు? పేరేమిటి?"

అతను "........ మా అమ్మాయి వనజ హైస్కూల్లో చదువుతోంది. నిజమే. కాని నేను వచ్చింది........"

నేను అతి గంభీరంగా "చూడండి వెంకటేశం గారు. మీ అమ్మాయికి ఎక్కువ మార్కులు వేయమని మీరు అడగటం న్యాయమా? మీ అమ్మాయి పరీక్షల్లో ఎలా వ్రాసిందో, దాని ప్రకారమే........"

"లలితా!" అరిచారాయన.

"అందరూ నన్ను లలితాదేవీ అనే పిలుస్తూ ఉంటారు. మీరూ అలాగే పిలిస్తే మంచిది."

ఇప్పటికి ఆయనకు నా మనసులోని భావమేమో అర్థమయినట్లుంది.

నేను కావాలనే ఆయన్ని వేళాకోళం పట్టిస్తున్నానని అర్థం కాగానే, కోపంతో బల్లమీద గుద్ది, "నాటకం చాలు లలితా" అని గర్జించాడు.

ఒకప్పుడు చాలాకాలానికిముందు, ఆయన ఇలాంటి గర్జనకు నా హృదయం, గాలి తగిలిన దీపంలా, అల్లల్లాడిపోయేది.

కాని ఇప్పుడో?

నాకే ఆశ్చర్యమనిపించేటంతగా నా హృదయం

కొరడు కట్టింది. భావోద్వేగంతో నా హృదయం, లాగి వదిలిన తంతిలా కంపించినా, మనసుమాత్రం అచలంగా ఉంది.

వీణానాదంలా, మధురంగా ధ్వనించింది నా కంఠ స్వరం: "ఇల్లు చాలా పాతది."

ఆయన ఆవేశంతో పైకి లేచి అటూ, ఇటూ తిరుగుతూ, "లలితా నేను నిన్ను క్షమించాను. ఇంటికి తిరిగి రాగలవా?" అన్నారు.

ఒకప్పుడు ఇలాటి మాటలు వినటంకోసం కలవ రించిపోయేదాన్ని.

ఈ అనుమాన ప్రకృతిగల మనిషి, ఏదో ఆధారం లేని సందేహంలో పడి, నా నడతను శంకించి, నన్ను దూరం చేసిన కొత్తలో, ఈ మాట అనివుంటే? ఆనందంతో పూజించేదాన్ని.

కాని, ఇప్పుడు?

నేను అనుకునేదాన్ని......ఆయన నన్ను పరిగ్రహిస్తానని అన్నప్పుడు, నా హృదయం పురి విప్పిన నెమలిలా నాట్యం చేయవచ్చు. వసంతమాసం లోని కోయిలలా సంతసించవచ్చుఅని కలలుకనేదాన్ని.

నా ఆశ, ఆకాంక్షలన్నీ ఫలించని నిరీక్షణలో కుంపటిమీది నీళ్ళలా ఇంకిపోయాయి.

మిగిలింది ఖాళీగిన్నె మాత్రమే.

మధుర భావనలన్నీ కాలిపోగా, మిగిలింది బూడిద మాత్రమే.

నా జీవితం వక్రమార్గం పట్టినప్పుడే వంకర పోయిన పెదవులను మరింత వంకరచేసి వ్యంగ్యంగా అన్నాను:

"క్షమించటమా? నేనేమీ తప్పుచేయలేదు. మీ క్షమాభిక్ష నా కనవసరం."

"లలితా, వెనుకటిదంతా మరచిపోలేవా?" అన్నా రాయన, అసహాయంగా.

"మరచిపోగలను......మరచిపోయాను కూడ...... దానితోబాటే నా పెళ్ళి సంగతి కూడ విస్మరించాను."

"లలితా, అప్పుడు నాది ఉడుకు రక్తం. చెప్పుడు మాటలు విని, అన్యాయంగా నిన్ను దూరం చేసు కున్నాను. నా కిప్పుడు బుద్ధి వచ్చింది."

"కాని నా ఉడుకు రక్తం ఇప్పుడు చల్లారిపోయింది. మళ్ళీ సంసార జీవితపు వేడిని అది భరించలేదు. అదీకాక, ఇప్పుడుమాత్రం నేను నిరపరాధినని మీరు ఎలా నమ్ముతున్నారు?"

"నాకే అనిపించింది—ఎవరో చెప్పినమాటలు నమ్మి, నీకు అన్యాయం చేశానని."

నేను వ్యంగ్యంగా, "ఓహో! మీకు నా మాట మీదకన్నా ఇంకొకరి మాటలమీదనే ఎక్కువ విశ్వాసం, నమ్మకమూను. అంతేకదా?"

"అప్పుడు నేను యువకుడిని. నీవు అంద గత్తెవి. నీ నడత బాగా లేదని ఎవరో చెప్పినప్పుడు, గుడ్డిగా నమ్మాను—ఇప్పుడనిపిస్తోంది, నే నెంత మూర్ఖంగా ప్రవర్తించానోకదా అని."

"ఇప్పుడు నాలో అందమూ లేదు. మీరు యువ కులూకారు. కాలం నా అందాన్ని కోరి స్వీకరించింది. కాని, అప్పుడు అపక్వంగాఉన్న మనస్సు, ఇప్పుడు పక్వమయింది."

"లలితా, నువ్వు నన్ను క్షమించలేవా? మళ్ళీ వచ్చి నాతో కాపురం చేయలేవా?"

నేను నవ్వి అన్నాను: "కాపురం........ఈ వయ స్సులోనా?" నా కిప్పు డెన్నేళ్ళో తెలుసా? నలభై రెండేళ్ళు. నే నిప్పుడు వృద్ధురాలిని"

"కావచ్చు. కాని, నీ ఇంట్లో నువ్వు వచ్చి ఉండ టానికి అభ్యంతరమేమిటి?"

లోలోపలనే రాజుకొంటున్న జ్వాలాముఖి పైకి లేచి, శిలాద్రవాన్ని చిమ్మింది.

"అభ్యంతరంకాక! ఇరవై యేళ్ళక్రితం మీరు ఈ మాట అనిఉంటే బాగుండేది. అప్పుడు నాకు ఇంకా అందరిలా బ్రతకాలనే ఆశ ఉండేది. నా భర్త, నా ఇల్లు, నా కాపురం, అన్న మోహమూ ఉండేది. నిరీక్షించి, నిరీక్షించి, నా హృదయం కరడుకట్టుకు పోయింది; శిలయిపోయింది."

"ఆలోచించుకో, తొందరపడకు" అన్నారాయన మృదువుగా.

మనస్సు ఇరవైయేళ్ళ క్రిందటి విషయాన్ని నెమరువేసింది.

అప్పుడు నాకు పెళ్ళయిన కొత్త. జీవితం నందన వనం అని అనుకుంటున్న రోజులవి.

ఓ భర్త తన భార్యకు 'పతివ్రతాధర్మాలు' బోధిస్తున్నాడు.

"ఉత్తమ ఇల్లాలు ఎప్పుడూ డబ్బు అక్కర్లేని సమయంలో కూడా భర్తకు ఉత్తరాలు రాస్తూ ఉంటుంది."

"అవునవును. భార్య అడగకుండా డబ్బు పంపించేవారే సరైన భర్త" తడుముకోకుండా సమాధాన మిచ్చింది ఆ యిల్లాలు.

రామారావు, (రాజమండ్రి)

నందనవనం సర్పాలకు కూడ ఆశ్రయమివ్వ గలదన్న విషయం నా కప్పుడు తెలియదు. ఒక్క సంవత్సరం కాకమునుపే, మా పచ్చటి కాపురానికి సంశయపు నిప్పురవ్వ తగిలి చిచ్చుపెట్టింది.

సత్యాసత్యాలను తెలుసుకొనే ఓరిమి లేదాయనకు. నాకూ అభిమానం ఓ పాలు ఎక్కువే. నాలో తప్పే లేనప్పుడు 'తప్పు చెయ్యలేదు' అని వాదించి ఒప్పించ వలసిన అవసరం నా కేమిటి? ఇంట్లో లేచిన దుమా రానికి నే నిచ్చిన సమాధానం: "నాలో నమ్మకం, విశ్వాసం ఉంటేనే నే నిక్కడుండగలను."

కాని ఆయనకు నాలో నమ్మకం లేకపోయింది. నా అత్తమామల, ఆడపడచుల మాటలే, వేద వాక్కా లయ్యాయి.

దీని పరిణామం—పసుపు కుంకుమతోనే పుట్టిల్లు చేరాను.

ఇంకో పిల్ల కన్య—చెర వదిలించుకుని వాళ్ళింట్లో అడుగుపెట్టింది.

ఇంటినుండి బయటకు అడుగుపెడితే చాలు. గుస గుసలు, కొంటెనవ్వులు నన్ను వెంటాడేవి.

నన్ను చుట్టు ముట్టిన వెక్కిరింతలు, వ్యంగ్యపు మాటలను ధైర్యంగా ఎదిరించాను.

పెళ్ళితో ఆగిపోయిన చదువు మళ్ళీ ప్రారంభిం చాను.

చదువు ముగిశాక స్వతంత్రంగా జీవితంలోకి అడుగుపెట్టాను.

ఆయన ఇంకో పెళ్ళి చేసుకునేదాక నా, హృద యంలో ఎక్కడో ఓ మూల, ఆశారేఖ మినుకు మంటూనే ఉండేది. కాని, ఆయన పెళ్ళి చేసుకున్న సంగతి వినగానే, నా ఆశాకిరణం ఆరిపోయింది. మనసు రాయి చేసుకొని, ఒంటరి బ్రతుకునే అల వరచుకొన్నాను.

ఇరుగు పొరుగు వేలెత్తి చూపిస్తున్నా, లక్ష్య పెట్టకుండా, బ్రతకటానికి ప్రయత్నించాను.

నా ప్రయత్నం విఫలమవలేదు.

ముగ్ధ బాలికల సహవాసం, నా జీవితానికి ఓ విధ మైన శాంతి నిచ్చింది. జీవితం ఒడుదుడుకులు లేకుండ సాగిపోతూంది.

ఇంత జరిగాక, ఇన్నేళ్ళ అనంతరం ఆయన వచ్చి "నీ ఇంటికి తిరిగి రా" అన్నప్పుడు నాకు కోపమే వచ్చింది.

"తొందరపడవద్దు" అని ఆయన హెచ్చరించి నప్పుడు, కాస్త నిదానించి ఆలోచించాను.

ఒక విధంగా ఆయన చెప్పటము సరియైనదే. జీవిత సంధ్యలో 'నా' అన్న వాళ్ళులేక, ఆఖరిదాక జీవితం సాగించటం దుర్భరమే.

జీవితపు దండకారణ్యంలో బంగారులేడి రూపం దాల్చి పరిగెడుతూన్న దాంపత్య జీవితాన్ని వెన్నం టడం నిరర్థకమన్న సంగతి నాకూ తెలుసు.

కాని, యువ్వనపు స్వర్ణకాంతికి అభిముఖంగా నిల్చున్న నాకు, గాజులో కూడ రత్నకాంతిని చూస్తున్న నా కాంక్షాపూరిత నేత్రాలకు, దూరంగా నిల్చున్న మాయ లేడి, అతి మనోహరంగా కనిపించింది.

నా మెడలోనున్నది దారంలో గుచ్చిన నల్లపూసల సరం మాత్రమే.

కాని, దానికున్న శక్తి ఎంతటిది!

నా మనస్సుమీద విజయం సాధించటంలో జయం పొందాను. దేహము, మనస్సులను గెల్చి, నా అధీనంలో ఉంచుకునే ప్రయత్నంలోనే నా వెంట్రుకలు తెల్ల పడ్డాయి. ముఖంమీద అక్కడక్కడ ముడతలు పడ నారంభించాయి. నలభై యేళ్ళకే, అరవై యేళ్ళ వృద్ధురాలినై పోయాను.

నేను మాట్లాడకుండా నిల్చోగానే, ఆయన రెండడు గులు ముందుకు వచ్చి, మృదువుగా "ఏమంటావు లలితా?" అన్నారు.

నా మనస్సు మెత్తబడటం ఆయన గమనించి నట్టే ఉంది.

క్రురతనంలో ఏదో తప్పు చేశారు. కాని, దాన్ని క్షమించి, జీవితంతో రాజీపడటమే మంచిదనిపించింది. ఆలస్యమైనా ఆయన తన తప్పు తెలుసుకొని నాలో విశ్వాసం ప్రకటించినందుకు సంతోషమయింది.

"సరే, అలాగే వస్తాను. కాని......"

"కాని ఏమిటి?......" అన్నా రాయన ఆత్రంగా.

# చావూ - బ్రతుకూ!

## ఐ. నాగమల్లారెడ్డి

అడుగుల నిడుచూ ఎడారిఓడ
వేడుకకై నను చూడక నీడ
ఎడారిలో...వడి ఎడారిలో
నడచుచుండె పెనుతుఫానులో...

బిడారి వర్తకు జీవన భృతికై
ఎడారిఓడకు ఈ పయనం
అడుగులు తడబడ వడివడి గాలులు
సుడివడి రేగెను ఆ సమయం!

గడపదాటనీ నవ వధూమణీ
బిడారి వర్తకు నవ సౌదామినీ
పగలే కలలను పతిని గురించీ
మగత నిదురలో మనసు తరించీ...

అందీ అందని సుధలను గ్రోలీ
పొందీ పొందని సుఖాల తేలీ
పొలిపోయెడూ కేళలో సోకను
గాలిదుమారం గుండెలో రేగెను!

చావూ-బ్రతుకూ అర్థంతెలియని
సాధుజంతువూ ఎడారిఓడను
బ్రతుకూ-భార్యా స్వార్థం తెలిసిన
-బిడారి వర్తకు దేహమునూ...

ఇసుక గుట్టలతో గగనంబూ
విసురుగ తాకిన ప్రభంజనంబు
ఒక్క క్షణములో కప్పివైచెను
దిక్కులేని మరణంబుగ జేసెను!

# తుది నిర్ణయం

"మీరెండవ భార్యకు నా రాక తెలుసా? ఆమె ఒప్పుకుంటుందా?"

గట్టిగా నవ్వేశా రాయన. "ఓ! నీకేమీ తెలియనట్టుందే! ఆవిడ చనిపోయి రెండునెలలయింది. ఐదుగురు పిల్లలున్నారు అంతే. నీవు వస్తే ఆక్షేపించేవారెవరు లేరు నువ్వు నిశ్చింతగా ఉండవచ్చు."

నా ముఖం తెల్లబడింది. నా కాళ్ళు నుంచునే శక్తిని కోల్పోయాయి. గబుక్కున కుర్చీలో కూర్చున్నాను. ఆయన నా దగ్గరగా వచ్చి, "ఏం జరిగింది లలితా?" అన్నారు కంగారుగా.

అయితే ఈయన తన తప్పు తెలుసుకొని పశ్చాత్తాపంతో నా దగ్గరికి రాలేదు. నామీద కరుణతో గాని, మమతతో గాని నన్ను పిలవటంలేదు.

ఈ వయస్సులో ఇంకో పెళ్ళి చేసుకోవటం అసాధ్యం. పిల్లలతో నిండిన గృహానికి, గృహిణి అవసరం ఎంతైనా ఉంది. తల్లిలేని పిల్లలకు తల్లిగా, భార్యలేని ఈయనకు భార్యగా ఉండటానికి ఓ స్త్రీ కావలసి ఉంది.

ఆయన మళ్ళీ రమ్మని తనను పిలవటం కేవలం స్వార్థదృష్టితో మాత్రమే. తనకోసం, తన పిల్లల కోసం, విధిలేక నన్ను ఆహ్వానించా రంతే.

నా సుఖ సంతోషాల ప్రశ్నే లేదిక్కడ. నా హృదయం రోషంతో మండిపోయింది. దెబ్బతిన్న నాగినిలా లేచి నుంచున్నాను.

"మీ రిక వెళ్ళవచ్చు. అప్పుడే గంట ఎనిమిది దాటింది. ఈ అసమయంలో మీ రిక్కడుండటం ఎవరన్నా చూస్తే అపార్థం చేసుకోవచ్చు" అన్నాను తీక్ష్ణంగా.

తన పాచిక పారినందుకు ప్రసన్నంగా ఉన్న ఆయన మొహం ముడుచుకుంది.

"నీవు ఒక పెద్ద సమస్య లలితా"

"ఆ సమస్యా పరిష్కారం మీరు చేయనక్కర లేదు. బయటికి నడవండి" అంటూ తలుపువైపు చూపించాను.

పిట్ట వలలో పడిందని సంతసించబోయినంతలో అది ఎగిరిపోవటం చూసిన వేటగాడిలా మండిపడ్డా రాయన.

"ఇప్పుడే కదా వస్తానన్నావు?" అన్నారు.

"మీమీద నాకు గౌరవం కాని, విశ్వాసం కాని లేవు. ఉన్న కాస్త అభిమానం కూడా, ఈ రోజుతో హరించుకుపోయింది. నేను గౌరవించలేని మనిషితో కలిసి జీవించటం అసంభవం. నా కీ జీవితమే అలవాటయింది. మీరు దయచేసి వెళ్ళండి."

"లలితా ......"

"ఇంకా మీరు వెళ్ళకపోయినట్టయితే, ఇరుగు పొరుగువాళ్ళను పిలవాల్సివస్తుంది."

నా కంఠంలోనున్న నిర్ధారాన్ని గమనించి, నిస్సహాయంగా బయటికి వెళ్ళబోతూ, "ఇంకోసారి ఆలోచించు" అన్నారు.

"ఇదే నా తుది నిర్ణయం" అంటూ దభేలుమని తలుపులు మూసి గడియపెట్టాను.

క్రమంగా ఆయన అడుగుల చప్పుడు దూరమయింది. ★